నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



మహబూబ్‌నగర్ : గత ప్రభుత్వ పాలనలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బలంతో నాతోపాటు పట్టణంలోని ప్రముఖుల ఫోన్ టాపింగ్ చేసి బెదిరిస్తూ కేసులు పెడుతూ అనేక అక్రమాలకు పాల్పడ్డ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాజేశ్వర్‌గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ బురుజు సుధాకర్‌రెడ్డి కోరారు. బుధవారంఎస్పీ హర్షవర్ధన్‌కు ఫిర్యాదు చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు విదేశాల నుంచి తెప్పించిన డివైసర్‌తో మా అందరి ఫోన్ కాల్స్ టాపింగ్ చేస్తూ మమ్ములను ఇబ్బందుల గురిచేసిన వారిపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌బ్రహ్మయ్య మీడియా సెల్ కన్వీనర్ సిజేబెనర్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్తా..



బాలానగర్ : సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామ కార్యదర్శులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రామ కార్యదర్శి గల్లీ గల్లీ తిరగలేకపోతున్నారు. ఆఫీసుకే పరిమిత మవుతున్నారు. బాలానగర్ మండలంలోని 37 గ్రామపంచాయతీలలో సర్పంచులు లేకపోవడంతో చెత్తాచెదారం గల్లీలో వేయటంతో గాలికి కాగితాలన్నీ లేచి వాకిట్లో పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలానగర్ మండల కేంద్రంలో మురుగు ఏరులై పారుతున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో ఇళ్ల మధ్యనే మురుగునీరు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ప్రతిరోజు గల్లీ గల్లీ తిరుగుతున్నప్పటికీ ఆ సమయానికి చెత్తాచెదారం పంచాయతీ ట్రాక్టర్లు వేయకపోవడంతో పక్క గల్లీలో పడేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శులు కారోబార్‌తో గల్లీ గల్లీ తిరుగుతూ గతంలో మాదిరిగానే చూసే బాధ్యత తమదేనా అని స్థానికులు కోరుతున్నారు.

పట్టు కోసం కాంగ్రెస్..ఉనికి కోసం బీఆర్ఎస్

- నేడు ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సర్వం సిద్ధం
- మొత్తం ఓటర్లు 1445 మంది స్థానిక ప్రజాప్రతినిధులు
- బీఆర్ఎస్‌కే అధిక ఓటర్లు
- క్రాస్ ఓటింగ్‌తో గెలుస్తామన్న దీమా
- క్యాంపు రాజకీయాలు నడిపిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

స్థాక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను పూర్తి చేసింది. ముఖ్యంగా కాంగ్రెస్ పట్టుకోసం పాకులాడుతుండగా ఉనికి కోసం బీఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. గురువారం జరిగే ఎన్నికలకు గత 15 రోజులుగా పార్టీలు క్యాంపు రాజకీయాలను నడిపారు. ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయో ఓటరు లిస్టులు ముందు పెట్టుకొని అంచనాలు వేస్తున్నాయి. చివరి ఓటు పోలయ్యే దాక అప్రమతంగా ఉండాలని పార్టీలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పరిమితమయిన ఓట్లు ఉండటం చేత ప్రతి ఒకరిని కలిసే ప్రయత్నం చేస్తున్నారు. ఏదో ఒక రూపంలో వారిని ప్రలోభాలకు గురి చేసి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడే అవకాశాలు ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోఉన్న సమయంలో అత్యధికంగా స్థానిక ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫిషియోలుగా గెలుపొందారు. మొత్తం 1445 మంది స్థానిక ప్రజా ప్రతినిధులకు గాను బీఆర్ఎస్‌కే అధిక సీట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 1039 కాంగ్రెస్‌కు 241, బీజేపీకి 119, ఇతరులు 46 మంది గెలుపొందారు.ముఖ్యంగా రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో సమీకరణలు మారుతున్నాయని అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా పోటీ పెట్టారనే విమర్శలు వస్తున్నాయి. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్‌లు అధికార బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేవిదంగా ప్రలోభాలకు గురిచేస్తున్నారు.పార్టీ మారకపోయినా... క్రాస్ ఓటింగ్ మీద ఆదార పడి ఉన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి ప్రధాన నాయకులు ఎవరూ... స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రియా శీలకంగా పనిచేయడం లేదు. గోవా క్యాంపును సైతం ఎమ్మెల్సీ అభ్యర్థి సొంతంగా నిర్వహిస్తున్నారు. మారిన రాజకీయ వాతావరణంలో ఎవరు గెలుస్తారో వేచిచూడాలి.

నవీన్‌కుమార్‌రెడ్డి వైపు మొగ్గు..

స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సర్పంచుగా, జెడ్పీటీసీగా, జెడ్పీ వైఎస్ చైర్మన్‌గా అనేక సేవలు అందించిన నవీన్ గెలుపు సునాయసమే అని దీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల హక్కులు, చట్టాల విషయంలో పూర్తిగా అవగాహన ఉన్న నవీన్ ఎమ్మెల్సీ పదవికి సమర్ధుడు అని ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీలకతీతంగా ఆయనకు పూర్తిస్థాయి మేజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజాప్రతినిధుల విషయంలో మేజార్టీ లేకపోయినా.. ఎందుకు పోటీలో పెట్టారో అర్థం కావడం లేదు. ముఖ్యంగా అక్రమ మార్గంలో గెలుపొందడం అప్రజాస్వామికం అన్నారు. స్థానిక ప్రజాప్రతిధులు అంతా ఆత్మ ప్రబోదానుసారం ఓటేసి తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.





నేడు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా శాసనమండలి ఉప్ప ఎన్నిక గురువారం జరగనున్నది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి, ప్రతిపక్ష బీఆర్ ఎస్ పార్టీ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, ఒక స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉన్నారు. ఎన్నికల అధికారులు పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1439 ఓట్లు ఉండగా అందులో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా ఉన్నారు. పార్టీలు బలాబలాలను ఒక్కసారి చూస్తే 850 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు ఉండగా, 350 మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు 50 మంది బీజేపీకి చెందినవారు కాగా మిగతావారు స్వతంత్ర అభ్యర్థులు ఓట్లు కలిగి ఉన్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఎక్కువమంది స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ముగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇరు పార్టీల అభ్యర్థులు స్థానిక ప్రజాప్రతినిధులను గోవాకు తీసుకెళ్లి క్యాంపు రాజ కీయాలులో ఉంచారు. శాసనమండలి ఎన్నికల్లో కేవలం స్థానిక ప్రజాప్రతినిలకు మాత్రమే ఓటు హక్కు ఉండడంతో భారీ ఎత్తున డిమాండ్ ఓటర్లు చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. 3 లక్షల నుండి 5 లక్షల వరకు ఒక ఓటు పలుకుతుందని చర్చ సాగుతుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఈ శాసన మండలి ఎన్నికలను చాలెంజిగా తీసుకోవడంతో గెలుపు ఎవరిదో అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మెజారిటీతో గెలిపించండి

- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు.. ఎంపీ అభ్యర్థి వంశీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పార్లమెంటు ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు అజ్మత్ అలీ ఆధ్వర్యంలో సుదర్శన్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని14 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. గత శాసనసభ ఎన్నికలలో అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలన్నీ కూడా తప్పకుండా అమలు చేస్తామన్నారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుకొని సాగు, తాగునీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి పునాదిరాళ్లు అని వారు కష్టపడి పని చేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్నారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి కార్యకర్త , నాయకులు కష్టపడి పని చేయాలని, కష్టపడ్డ వాళ్లకి తప్పక గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ సురేందర్ రెడ్డి, ఎస్. పీ వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి నైతికత లేదు

- కాంగ్రెస్ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పెట్టుబడి దారులకు అనైతికం గా సహకరిస్తూ, ప్రజలపై పన్ను భారాన్ని విధిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ విధాలతో పాలిస్తూ నైతికత కోల్పోయిందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో ఘాటుగా స్పందించారు. కార్పోరేట్ పెద్దలకు రాయితీలు ప్రోత్సాహకాలు ఇస్తూ, పేదలపై జీ ఎస్ టీ లను మోపుతుందని ఎద్దేవాచేశారు. మామూలు ఇచ్చి వ్యాపారం కొనసాగించండి అని, చందాలు ఇచ్చి దందాలు చేసుకోవాలి అనే పద్దతిలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. అందులో భాగంగానే అరబిందో ఫార్మా , హెటిరో డ్రగ్స్, హెంకో ల్యాబ్స్ , యశోద హాస్పిటల్స్, చెన్నై గ్రీన్ వర్డ్స్, ఫ్యూచర్ గేమింగ్ , హెూటేల్ సర్వీసెస్, హల్దియా ఇంజినీరింగ్, హీరో మోటార్స్ , నవయుగ ఇంజినీరింగ్ తదితర కంపెనీల ద్వారా కోట్ల కొద్దీ ఎలక్ట్రోలర్ బాండ్‌ల పేరబీజేపీకి లబ్ది చేకూరిందని ఆరోపించారు . కేంద్రంలోని బీజేపీ సర్కారు మాట వినకపోతే వారిపై సీబీఐ ఈడీ, ఐటీ, వంటి సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని , ఎలక్ట్రోలర్ బాండ్ లపై సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసినా చలనం రాలేదని, ఇలాంటి ప్రభుత్వం ఇంకా కొనసాగితే భారతదేశపు ఐక్యతకు భంగం కలుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ సౌభ్రాతృత్వం , సమానత్వం కాపాడాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని చెప్పారు. భారత రాజ్యాంగం నేడు ఆపదలో పడ్డదని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని వెంటనే దించి రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

పింఛన్ తీసుకోవాలనుకుంటే..
కిలోమీటర్ నడవాల్సిందే..!

- ఇబ్బందుల్లో .. వృద్ధులు, వికలాంగులు
- గ్రామ నడిబొడ్డున పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేయాలి

హన్వాడ : మండలంలోని టంకర గ్రామంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్ తీసుకోవాలంటే కిలోమీటర్ నడిచి తీసుకోవాల్సిందే. ఇది టంకర గ్రామంలో పోస్ట్ ఆఫీస్ గ్రామానికి చివరిలో ఉంది. పదివేల జనాభా ఉన్న గ్రామంలో 3600కు పైగా ఓటర్లు ఉన్నారు. 1000కి పైగా వృద్ధాప్య వికలాంగుల వితంతు పెన్షన్ దారులు ఉన్నారు. మండలంలోని అతిపెద్ద గ్రామపంచాయతీ గల ఈ గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఊరికి చివరన ఉన్నది అక్కడ పింఛన్లు ఇతర సేవలు పొందాలంటే గ్రామ చివర నుంచి పోస్టాఫీస్ వరకు కిలోమీటర్ దూరం వెళ్లి పింఛన్లు తీసుకోవాలి. వృద్ధులు, వికలాంగులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. 1000 కి పైగా ఉన్న పింఛన్దారులకు పోస్టాఫీస్ దగ్గర కనీస వసతులు లేవు ఎండాకాలం ఎండలు మండుతున్న కనీసం తాగడానికి కూడా నీరు లేవు మహిళలకు టాయిలెట్లు లేవు దీంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. దీనిపై గతంలో ఎన్నోసార్లు పై అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని పింఛన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టాఫీస్ ను గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ నడిబొడ్డున పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు..

మా గ్రామంలో పోస్టాఫీస్ ఊరు చివరన స్కూల్‌కు దగ్గరలో ఉన్నది. కనీస వసతులు లేవు. తాగడానికి మంచినీరు లేవు. మహిళలకు టాయిలెట్లు లేవు. అందరికీ ఉపయోగకరమైన స్థలంలో పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేస్తే సేవలు అందరికీ అందుతాయి.

- రాములు, కేవీపీఎస్ మండల నాయకులు

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్



మహబూబ్ నగర్ : ఏప్రిల్ 2 న జరగబోయే ఎస్ఎఫ్ఐ అడ్డాకుల మండల మహాసభ జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు భరత్ కోరారు. బుధవారం ఎస్ఎఫ్ఐ అడ్డాకుల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ పాల్గొనిమాట్లాడుతూ మండలంలోని విద్యావంతులు, మేధావులు, అభ్యుదయవాదులు, విద్యావేత్తలు, ఏప్రిల్ 2న జరగబోయే అడ్డాకుల మండల ఎస్ఎఫ్ఐ మహాసభలు జయప్రదం చేయా లని కోరారు. ఈ మహాసభలో భవిష్యత్ ఉద్యమ కార్యచరణ పలు తీర్మానా లతో ముందుకు సాగు తుందని అన్నారు. విద్యారంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన విద్యకు సరైన బడ్జెట్ కేటాయి ంచకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి కొఠారి కమిషన్ విద్యనే కొనసా గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్స్ , మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని అన్నారు, లేనిపక్షంలో భవిష్యత్‌లో ఎస్ఎఫ్ఐ ఆందోళనలకు పిలుపు నిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జీవ రత్నం , కరు ణాకర్, నగేష్,రాజు,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే : హెచ్ఎం



మిడ్జిల్ : బాలికలు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని, కరాటే మనోధైర్యాన్ని కల్పిస్తుందని హెచ్ఎం శ్యామల కుమారి పేర్కొన్నారు. మండలంలోని చిల్వేర్ యూపీఎస్ పాఠశాలలో కేంద్రప్రభుత్వం రాణి లక్ష్మీ బాయి కరాటే కార్యక్రమంలో భాగంగా గత 45 రోజుల నుంచి పాఠశాలలో మాస్టర్ విద్యార్థులకు కరాటే కరాటే శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆమె ము ఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాణిలక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీనికి అనుగు ణంగా పాఠశాలలో 45 రోజుల కరాటే శిక్షణ తరగతులు లో భాగంగా పాఠశాలలో చదువు కుం టున్న బాలికల ఆత్మరక్షణ కోసం ఎలాంటి సంఘటనలు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు రక్షణగా విద్యాశాఖాధికారులు నిపుణులైన శిక్షకులచే పాఠశాలల్లో కరాటే నేర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం సమయంలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామని అన్నారు. బాలికలపై తరచూ ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న అఘాయిత్యాలను చూసి తల్లిదండ్రులు బాలికల రక్షణపై దిగులు పడుతున్న సమయంలో ప్రభుత్వం బాలికలకు రక్షణగా కరాటే శిక్షణ ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. బాలికల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపడం దీని లక్ష్యమని చెప్పారు. విద్యార్థినులు ఎలాంటి అలసట లేకుండా కరాటే శిక్షణలో పాల్గొన్నారని చెప్పారు. కరాటే మాస్టర్ మల్లేష్ మాట్లాడుతూ నేనుకూడా ముందుగా జడ్చర్ల లో సీనియర్ సీ. బాలు కరాటే మాస్టర్ శిక్షణలో శిక్షణ పొంది మాస్టర్‌గా ఈ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నానని తెలిపారు. ఈ శిక్షణ లో బాలికలు 24 మెళకువలు నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు గురుప్రసాద్ గౌడ్ , వెంకటయ్య, పీ. హర్యా, శ్రీలత , బీ. రమేష్ గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మకాన్ని నిలబెడతారా.. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడతారా..!

హన్వాడ : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు ఆయా పార్టీల నమ్మకాన్ని నిలబెడతారా క్రాస్ ఓటింగ్ పాల్పడతారా.. అన్నది చర్చనీయాంశంగా మారింది. మండలంలో 14 మంది ఎంపీటీసీలు, ఒక జెడ్పీటీసీ ఉన్నారు. అందులో ఒకరు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారు. 13 మంది ఎంపీటీసీలు ఒక జెడ్పీటీసీ టీఆర్ఎస్ నుంచి గెలిచిన వారే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా నవీన్ కుమార్ రెడ్డి పోటీ చేస్తున్నారు. మన్నే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు . మండలంలో అత్యధికంగా టీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన వారు ఉండడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోలోపల క్రాస్ ఓటింగ్ వేయడానికి ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వీరందరినీ గోవా టూర్‌కు తీసుకెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఒక్కొక్క ఎంపిటిసి లక్ష రూపాయలు ఇప్పటికే మూట చెప్పినట్లు సమాచారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోపాయి కారిగా లక్షన్నర ఇచ్చినట్లు సమాచారం కాగా బీఆర్ఎస్ అభ్యర్థి ఇంకో రెండు లక్షలు ఒక్కొక్కరికి ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీ ఆర్ఎస్ నుంచి గెలిచిన ఎంపీటీసీలకు, జెడ్పీటీసీలకు ఇంకో మూడు లక్షలు ఇచ్చేందుకు తమ పార్టీ వర్గాల ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కొంతమంది బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు నమ్మకంతో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు.. మరికొందరు బీఆర్ఎస్ పార్టీలో మేము ఎలాంటి పనులు చేసుకోలేదు డబ్బులు ఎవరూ ఎక్కువ ఇస్తే వారికి ఓటేస్తామని మరికొందరు అంటున్నట్లు సమాచారం. గోవా టూర్ నుంచి నేరుగా ఓటింగ్ కేంద్రానికి ఓటర్లను తీసుకెళ్లడానికి రెండు పార్టీలు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.. కానీ నమ్మకం నిలబెడతారా క్రాటింగ్ పాల్పడుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అభ్యర్థుల గెలుపోటములు ఓటర్ల చేతుల్లో ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



అక్రమంగా కలప రవాణా

గండీడ్ : మండలంలో రోజు అక్రమ కలప రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. బుధవారం కొంతమంది కలప వ్యాపారులు అక్రమ సంపాధనే ధ్యేయంగా ఇష్టానుసారంగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు, టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొంత మంది అటవీ అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. మహమ్మదాబాద్ రేంజ్ పరిధిలో వేలాది చెట్లను నరికి ఇటుక బట్టీలకు, సా మిల్ డిపోలకు తరలుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అడవులు హరితహారం మొక్కలు వీరి కంటపడితే ఖతమైనట్లుగానే వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

తిరుమలనాథ స్వామి ..
కల్యాణోత్సవంలో నాయకులు



బాలానగర్ : బాలానగర్ మండలంలోని పేద్దరేవెల్లి గ్రామంలో తిరుమలనాథ స్వామి గుట్ట పైన మూడు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి , బీజేపీ బాల సుందరీ దేవి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ సాధు వెంకట్రెడ్డి గత నాలుగు రోజుల నుంచి కళ్యాణోత్సవం గజ స్థంభం హోమం తదితర కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాదు వెంకటరెడ్డి మాట్లాడుతూ చాలా పవిత్రమైనది గత కొన్ని సంవత్సరాల కిందట ఇక్కడ వెలసిన స్వామికి తన సొంత డబ్బులతో గుడి నిర్మాణం, కళ్యాణ మండపం గుట్టపైకి సీసీరోడ్డు వేయించానని తెలిపారు. ప్రతి సంవత్సరం కల్యాణోత్సవంలో పరిసర ప్రాంతాల ప్రజలు బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ఆయన వెంబడి గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి ..
కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- బీజేపీ మండల ఇన్‌చార్జి జనార్దన్ రెడ్డి

మిడ్జిల్ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ముచ్చర్లపల్లి జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తల అందరి సహకారంతో ఉమ్మడి మిడ్జిల్ మండల ఇన్‌చార్జ్‌గా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు శాలువా, పూలమాలతో ఆయన్ని ఘనంగా సన్మానించారు ఇప్పటి నుంచి కర్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికులుగా పోరాడి పని చేసి పని చేస్తే నే పాలమూరు గడ్డ పై కషాయం జెండా ఎగుర వేయాగలుగుతాం అని అన్నారు. అదేవిధంగా మన పాలమూరు నుంచి పార్లమెంట్‌కు డీకే అరుణను పంపించి ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవాలి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలు స్వాగతిస్తున్నారని, మన కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఒక్కరినీ కలిసి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ , సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి , పల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

బాలానగర్ : రానున్న ఎలక్షన్ సందర్భంగా జాతీయ రహదారి పైన ప్రభుత్వం చెక్‌పోస్టలను ఏర్పాటు చేసింది బుధవారం సాయంత్రం జాతీయ రహదారి పోలీస్‌స్టేషన్ సమీపంలో నారాయణపేట జిల్లా కోస్గి మండలానికి చెందిన మహబూబ్ రూ.3 లక్షలు తీసుకువెళ్తుండగా పోలీసుల తనిఖీలో పట్టుబడినట్లు ఎస్ఐ త్రిపాఠి తెలిపారు. రూ. 3 లక్షలకు ఎలాంటి సమాచార పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

జబ్బార్‌కు టీజేఎస్ జిల్లా అధ్యక్షుని పరామర్శ

నవతెలంగాణ - వనపర్తి



హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో ఐదు రోజుల నుండి ఊపిరితిత్తుల వ్యాధితో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్‌ను తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాదర్ పాష బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యం కుదుటపడాలని, త్వరగా కోలుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శికి జాన్ వెస్లీ పరామర్శ

నవతెలంగాణ - వనపర్తి / ఆత్మకూర్



గత కొన్ని రోజులుగా నిమోనియాతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ బుధవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

మనోధైర్యంతో నిబ్బరంగా ఉండాలని ఆయన జబ్బార్‌కు సూచించారు. జబ్బార్‌ను పరామర్శించిన వారిలో వనపర్తి జిల్లా నుంచి సీనియర్ నాయకులు మహమ్మద్, అమరచింత మండల కార్యదర్శి గోపి, జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటేష్, ఎస్.రాజు, ఎస్.అజయ్, బుచ్చన్న ఉన్నారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన హమాలీ యూనియన్ కార్యదర్శి నగిరి ఆంజనేయులు, నగిరి రాధ కుమార్తె ప్రధానం వేడుక బుధవారం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రధానానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువైన కృష్ణవేణిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శేఖర్, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, లచ్చ గౌడ్, రవిరెడ్డి, లక్ష్మి నారాయణ, ఖాజరాం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేత..



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి, నాయకులు డిమాండ్ చేశారు. మదనపురం మండల తహశీల్దార్ అబ్రహాం లింకన్‌కి వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ, రైతు బంధు, 24గంటల ఉచిత కరెంటు, పంటలకు బోనస్ అని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. కరెంట్ కోతలతో నేడు పంటలు ఎండిపోతుంటే రైతులు విలవిలలాడుతున్న ప్రభుత్వానికి కనపడటం లేదని వాపోయారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కల్లుగీత కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ -ఆత్మకూరు

హైదరాబాదులోని గాంధీ భవనం నందు రాష్ట్ర కల్లుగీత విభాగ కార్యాలయం బుధవారం ప్రారంభోత్సవం జరిగినది. ఇటి కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజ్ గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బి.భాస్కర్ గౌడ్ , భరత్ కుమార్ గౌడ్ , రాష్ట్ర కన్వీనర్ మొగిలి అశోక్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రాజయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ఏటి చిన్న నాగన్న(63) తండ్రి శాంతన్న గ్రామం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఇతను మంగళవారం రాత్రి తన సొంత పోలంలకు వెళ్లిన సందర్భంలో పాము కర్చినట్లు అనుమానం వచ్చిన ,ఏమి కాదులే ధైర్యంతో ఇంటికి వచ్చి ఉన్నాడు. తిరిగి రాత్రి కడుపు లో బిగ్గరపట్టడం గుండె బిగ్గర పట్టడంతో ఇంటివారికి చెప్పడంతో ఇంటి వారు చికిత్స నిమిత్తం తీసుకు వెళ తున్నగా మరణించినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం



నవ తెలంగాణ - వనపర్తి

మార్చి 28న గురువారం జరగబోయే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో 4వ నెంబర్ పోలింగ్ కేంద్రం సకల సౌకర్యాలతో సిద్ధమైంది. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. 218 మంది ఓటర్లలో కూడిన 4వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని, అనుమతి లేని వ్యక్తుల్ని పోలింగ్ కేంద్రం పరిసరాల్లో అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, ఎన్నికల సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్సు హాల్లో తాగునీటి సమస్య, ఉపాధిహామీ పనులపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగునీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరం ఉందన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీలు లేకుండా చూసుకోవడం అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకుని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సిబ్బంది ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలో 3రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు,



ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, తాగునీటి వృధాను అరికట్టి, నీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో నీటి వనరులు, సరఫరా వ్యవస్థలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల ను వేగంగా పరిష్కరిచాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు బోర్డులు రాయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

లేబర్ మొబిలైజేషన్ పెంచాలి..

ఉపాధి హమీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉందని కారణాలపై నివేదిక సమర్పించాలని సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. పని ప్రదేశాల్లో తాగునీరు, షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతివారం సకాలంలో మస్టర్ పూర్తి చేసి సమయానికి కూలి డబ్బులు అందే విధంగా చూడాలని, నిర్లక్ష్యంగా బాధ్యతా రహితంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సరీలలో, హరితహారంలో నాటిన మొక్కలకు సక్రమంగా నీటిని అందించి రక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అదేశించా రు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, ఫాగింగ్, బ్లీచింగ్ చేస్తూ దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీడీ డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి, మిషన్ భగీరథ ఎస్ఈ.జగన్మోహన్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవోలు, ఏపీఓలు, డీఈలు, ఏఈలు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



నవతెలంగాణ - వనపర్తి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నిక గురువారం నిర్వహించనున్నారు. ఇందుకోసం మొత్తం 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1,439 మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఓటు వేయనున్నారు. కాంగ్రెస్ నుంచి మన్నే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి నవీన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్ గౌడ్ బరిలో ఉన్నారు. గత కొన్ని నెలలుగా స్థానిక సంస్థలలో ఎన్నికైన వందలాది మంది ప్రజాప్రతినిధులు పార్టీలు మారుతుండటంతో మహబూబ్‌నగర్ స్థానిక అధికారుల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానానికి క్రాస్ ఓటింగ్ జరగడంపై రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. గురువారం ఉపఎన్నిక జరుగనుండగా మొత్తం 1,439 మున్సిపల్ వార్డు సభ్యులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వంటి స్థానిక సంస్థలకు ఎన్నికైన సభ్యులైన ఓటర్లు, వీరిలో దాదాపు 1000 మందిని కాంగ్రెస్, బీఆర్ ఎస్‌లు గోవా, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు తరలించి అక్రమా ర్జనకు పాల్పడుతున్నారని సమాచారం. ఆసక్తికరంగా, నారాయణపేట సెగ్మెంట్లలో 100 మంది ఎన్నికైన సభ్యుల ను కలిగి ఉన్న బీజేపీ కూడా కాంగ్రెస్‌కు క్రాస్ ఓటింగ్ భయం ఉంది. ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బంధువు మన్నె జీవన్ రెడ్డిని కాంగ్రెస్ తన అభ్యర్థిగా నిలబెట్టగా, బీఆర్ఎస్ అభ్యర్థిగా మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ ఎన్.నవీన్‌కుమార్ రెడ్డి పోటీ చేశారు. 1,439 మంది ఓటర్లలో, వారిలో దాదాపు 72శాతం మంది బీఆర్ ఎస్‌కి చెందినవారు. కానీ మారిన దృష్టాంతంలో, వందలాది మంది బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. అధికారికంగా, అనధికారికంగా పార్టీ 'ఆపరేషన్ ఆకర్ష్'లో భాగంగా బీఆర్ఎస్ చైర్‌పర్సన్‌లపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాల లో గులాబీ పార్టీ అనేక మున్సిపాలిటీలను కోల్పోయిందని గతంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఒక సీనియర్ నాయకుడు చెప్పారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తన అసెంబ్లీ నియోజకవర్గం కొడంగల్ గతంలో మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోకి రావడంతో ఈ ఎన్నికల్లో గెలుపు పార్టీకి కీలకం కావడంతో ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

ఎన్నికల విధులు సమన్వయంతో నిర్వహించాలి : జిల్లా ఎన్నికల అధికారి

సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు తమ విధు లు పట్ల పూర్తి అవగాహన కలిగివుండి సమన్వయంతో పని చేయాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీలోని ప్రజావాణి హాల్లో ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని దిశానిర్దే శం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సెక్టార్ అధికారు లు ప్రతినిధులని వారు ఎంత సమర్థవంతంగా పనిచేస్తే ఎన్నికలు అంత సజావుగా ప్రశాంతంగా పూర్తి అవుతుంద న్నారు. అందుకే సెక్టార్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ స్థానిక వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకోవడం, రూట్ సరిగ్గా అర్థం చేసుకోవడం స్థానిక సమస్యలను ఆకళింపు చేసుకొని ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధం గా చూసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద చలువ నీడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకు డు రమేష్ రెడ్డి సెక్టార్ ఆఫీసర్లకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. త్వరలోనే పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సెక్టార్ అధికారులు పోలీస్ సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.



ఆత్మకూరు బస్టాండ్‌కు 42 వసంతాలు

- స్థలం సమకూర్చిన వారు ఎస్ నరసింహారెడ్డి
- ప్రారంభం 28 మార్చి 1982
- కలగానే మిగిలిన డిపో ఏర్పాటు





నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గల రోడ్డు రవాణా శాఖ వారి బస్సు ప్రయాణికుల ప్రాంగణం పూర్వం ఆత్మకూరు పంచాయతీ సమితి ప్రెసిడెం ట్‌గా ఉన్న ఏస్.నరసింహారెడ్డి, రోడ్డు రవాణా శాఖకు ఇవ్వడం జరిగింది. ఈ బస్టాండ్ ప్రారం భం 28 మార్చ్ 1982 ప్రారంభానికి అమర చింత నియోజకవర్గం శాసనసభ్యులు కీర్తిశేషులు కె.వీరారెడ్డి, అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పి.గోవర్ధన్ రెడ్డి, గ్రామీణ నీటి సరఫరా యువజన సర్వీస్ శాఖ మంత్రులు పి.గోవర్ధన్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ బోర్డు మెంబర్ బి.మోహన్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కే.ఓబుల్ రెడ్డి జనరల్ మేనేజర్ ఎస్.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు పట్టణం పూర్వము తాలూకా కేంద్రంగా పేరుగాంచడంతో బస్టాండ్ ఏర్పటకు అప్పటి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆత్మకూరు తాలూకా కేంద్రానికి నర్వ, చిన్నచింతకుంట, దేవరకద్ర, మండలాలకు కేంద్రంగా ఉన్నది.మొదటిగా మహబూబ్‌నగర్, వనపర్తి పట్టణాలకు బస్సులు నడపడం జరిగింది. క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 11 రూట్లలో బస్సులు నడుస్తున్నాయి. ప్రస్తుతం దాదాపు 9 ఎక్స్ ప్రేస్ బస్సులు నడుస్తున్నాయి. వనపర్తికి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు, గద్వాలకు గంటకు ఒక బస్సు, నియోజకవర్గం మక్తల్ కు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఒక బస్సు నడుస్తున్నది. ఇట్టి బస్టాండ్ నుండి ఉదయం 4:30 నుండి రాత్రి 8:30 వరకు నిరంతరం బస్సులు నడుస్తూ ఉంటాయి. అలాగే రాత్రికి రెండు బస్సులు నైట్ హాల్ట్ గా ఇక్కడే ఉంటాయి. బస్టాండ్ నందు టీ స్టాల్, జనరల్ స్టోర్ ,మరియు కార్గిల్ పార్సిల్ కొరియర్ సర్వీస్ నడుస్తున్నది. ప్రయాణిక్లాక్ సౌలభ్యం కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నాయి.

బస్ డిపో ఏర్పాటు చేయాలి..

ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు అయినా బస్ స్టాండ్ కు రోజు అనేక బస్సులు వస్తూపోతుంటాయి కావున ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయింది కావున బస్సు డిపో ఏర్పాటు చేయాలి.

-జగదీశ్వర్, వెంకటేష్ ఆత్మకూర్.





రూ.9లక్షల 69 వేల 750 సీజ్ : ఎస్పీ

- 1082 లీటర్ల మద్యం సీజ్
- 94 మంది బైండ్ ఓవర్
- 23 ఆయుధాలు స్వాధీనం

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్ ఉన్న నేపత్యంలో రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ఆరు చెక్ పోస్టలలో 24/7 ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. దీనిలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో బుధవారం వరకు 11 క్యాష్ సీజ్ కేసులు చేసి రూ.9లక్షల 69వేల 750 క్యాష్ నీ సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. 48 లిక్కర్ కేసులు చేసి 1078 ఐఎంఎఫ్ఎల్, బీర్ బాటిల్స్, 4 లిటర్స్ నాటుసారా సీజ్ చేశామన్నారు. అమౌంట్ 4లక్షల 12వేల 073, 67 బైండ్ ఓవర్ కేసులు చేసి 94 మందిని బైండ్ ఓవర్ చేశామన్నారు.అలాగే 23 ఆయుధాలను స్వాధీనం చేసుకునట్లు ఎస్పీ తెలిపారు.

నర్సరీ పరిశీలన



నవతెలంగాణ- తాడూర్

మండల పరిధిలోని ఇంద్రకల్ ఐతోల్ గ్రామంలో నర్సరీ ఫీడర్ ఛానల్ వర్క్‌ను డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా నిరంతరం నీరుపోసి రక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి పియర్ ఏపీఓ చంద్ర సిద్ధార్థ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ సబ్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్ బుధవారం ఉయ్యాలవాడ సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి చిన్నారికి వాక్సినేషన్ చేయలని, ముందుగానే తయా రుచేసుకున్న లబ్దిదారుల వివరాల ప్రకారం వాక్సిన్ చేయించాలని ఏ ఒక్క చిన్నారి ని వదిలేయొద్దని సూచించారు. వాక్సిన్ నమోదు వివరాలను యూవిన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అడిషనల్ డీఎంహెచ్ఓ వెంకటదాస్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ వెంకటదాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన చేశారు. ఈ సందర్భంగా వైద్య కేంద్రంలో ఉన్న పాలు రికార్డులను పరిశీలించారు. వైద్యులతో పాటు సిబ్బంది విధులకు సకాలంలో హాజరై ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకంగా అచ్చంపేట పరిసరాలలో ఉన్న ట్రైబల్ ఏరియాలో రక్తహీనతతో ఉన్న వారిని గుర్తించేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా మొత్తం ప్రతి పీహెచ్ పరిధిలో ఉన్న వారిని గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారి స్వప్న, ఇస్మాయిల్, ఫార్మసిస్ట్ బాలరాజ్, సూపర్వైజర్ గౌస్ ఉన్నారు.

కోడిపందాలు ఆడుతున్న 11 మంది అరెస్ట్

నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని చందుపట్ల గేటు సమీపంలో కోళ్ల పందాలు ఆడుతున్న సమాచారం తెలుసుకున్న ఎస్సై గోవర్ధన్ సిబ్బందితో దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర రూ.13,100 నగదు, ఎనిమిది సెల్ ఫోన్లు, ఆరు బైకులు, రెండు కోళ్ల స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



నవతెలంగాణ - ఊరుకొండ

ఊర్కొండ మండలంలోని జగబోయిన్ పల్లి గ్రామానికి చెందిన శీలం అంజమ్మ(50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖరా చారి, జంగయ్య, మల్లేష్, అహమద్, అంజిరెడ్డి, రాంరెడ్డి, బాలయ్య, చెన్నయ్య, చెన్నప్ప, ఆంజనేయులు, అజర్, చంద్రయ్య, నజీర్, కాసిమ్, తదితరులు పాల్గొన్నారు.

రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



మండలంలోని రఘుపతిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని శిశువులకు సకాలంలో టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఏ ఒక్క చిన్నారిని వదిలేయకుండా ప్రణాళిక ప్రకారం వారికి టీకా వేయాలన్నారు. విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసిస్ట్ అనురాధ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చండి

- చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు సహకరించండి
- ప్రజల వేడుకోలు



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల కేంద్రంలో బస్టాప్ పోచమ్మ టెంపుల్ చౌరస్తా లో తాగునీటి చలివేంద్ర ఏర్పాటుచేసి ప్రయాణికులకు, బాటసారులకు తడిపి దాహార్తి తీర్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు 25 కిలోమీటర్ల దూర ప్రాంతలా నుండి ప్రభుత్వ కార్యాలయాలా పనుల నిమిత్తం రెవెన్యూ, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి, మహిళా మండలి సమైక్య, వెటర్నరీ, బ్యాంకులు, మీ సేవ, అగ్రికల్చర్ ఆఫీసులో చుట్టూ మారుమూల గ్రామాల నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తుంటారు. పనులు సకాలంలో పూర్తికాక, వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల కొరకు పడికాపులు కాస్తూ గంటల తరబడి వేచి ఉండటం తప్పదు. మరి ఈ వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగి విపరీతమైన మండుటెండల్లో వచ్చే ప్రజలకు మండల కేంద్రం చౌరస్తా కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపశమనం కలుగుతుంది. చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, మంచి మనసు సహాయంతో చలివేంద్రం ఎక్కువగా ప్రతిగా ఉండే కుడలి ప్రదేశంలో ఏర్పాటు చేసి వివిధ పనుల నిమిత్తం వచ్చే ఇతర గ్రామస్తులకు, ముఖ్యంగా పేదవారికి ఈ చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయి.

దాతలు ముందుకు రావాలి..



చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకురావాలి. మండలానికి వివిధ పనులపైన 12 కిలో మీటర్ల నుండి వారాని కి రెండుసార్లు రాక తప్పదు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛంద సంస్థలు, పాలకులు దాతలు ముందు కొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. మధ్యాహ్నం సమయంలో బాటసారులకు అందుబాటులో ఉండేలా చూడాలి.

- గొడుగు సురేష్, రాయిచెడు

చౌరస్తాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..



చౌరస్తాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. మండల కేంద్రానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతిరోజు మారుమూల ప్రాంతాలకు చెందిన ప్రజలు, రైతులు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వృద్ధులు బాటసారిగా ఇతర ప్రాంతాలకు బస్సులలో ప్రయాణం చేస్తుంటారు. మండల కేంద్రంలో ప్రజలు రద్దీగా ఉన్న చౌరస్తాలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయాలి.

- చింతల నాగరాజు,
వ్యవసాయ కార్మిక సంఘం
మండల నాయకులు

అధికారులు స్పందించాలి..



చలివేంద్రాల ఏర్పాటుకు అధికారులు స్పందించాలి. ప్రజా ప్రతినిధులు, నాయకులే కాకుండా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి కొరకు అవసరమయ్యే ఇలాంటి మంచి పనులకు స్పందించి సేవా భావంతో అధికారులు ముందుకొచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రజల దాహార్తిని హార్తిని తీర్చిన వాళ్ళవుతారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించే బాధ్యత మండలస్థాయి ఉన్నత అధికారులకు ఉంటుంది.

- మొగిలి శేఖర్,
సమాచార హక్కు రక్షణ చట్టం-2005,
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ పి.ఉదయ కుమార్

నవతెలంగాణ-కందనూలు

గురువారం జరుగుతున్న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక ఏర్పాట్లపై జిల్లా పరిధిలోని అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అచ్చంపేట పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉప ఎన్నిక నిర్వహణ పోలింగ్ ఏర్పాట్లపై మౌలిక వసతులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఆర్వోలు, నోడల అధికారులు సమన్వయంతో పనిచేసి భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ పట్టణంలో ఒక్కో పోలింగ్ కేంద్రం చొప్పున జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 319 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 101 మంది ఓటర్లు, కొల్లాపూర్ నియోజకవర్గంలో 67 మంది ఓటర్లు, అచ్చంపేట నియోజకవర్గంలో 79 మంది ఓటర్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 72 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పైకా భవనంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల రూమ్ నెంబర్ 5 పోలింగ్ కేంద్రం, అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి బి-సెక్షన్ రూమ్‌లో పోలింగ్ కేంద్రం, కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ హాల్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ ఇతర అధికారులు ఉన్నారు.





ఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు బ్యాలెట్ రూపంలో ఎమ్మెల్సీ ఎన్నికలు : కలెక్టర్



నాగర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పైక భవనంలో ఏర్పాటుచేసిన శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ బుధవారం సాయంత్రం సందర్శించి వసతులను పరిశీలించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనున్న ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా అధికారులు ఆయన ఆదేశించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 101 మంది ఓటర్లు బ్యాలెట్ రూపంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ తహసిల్దార్ చంద్రశేఖర్ ఇతర అధికారులు ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికలవేళ బీజేపీకి బిగ్ షాక్

- మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఆ పార్టీకి రాజీనామా..!
- నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ వీడుతున్నట్లు ప్రకటన



నవతెలంగాణ -కల్వకుర్తి

పార్లమెంటు ఎన్నికలవేళ బీజేపీ పార్టీకి కల్వకుర్తి నియోజకవర్గంలో బిగ్ షాక్ తగిలింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో బీజేపీని వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లురవి విజయం కోసం పనిచేస్తానన్నారు. బీజేపీలో చేరిన కొద్ది సమయంలోనే నాకు ఆ పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని, అయినప్పటికీ సొంత ప్రాంతం అభివృద్ధి కోసం పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. పార్టీ నాయకులు ఈటల రాజేందర్, జితేందర్ రెడ్డి, తదితరుల సహకారం మరువలేనిదన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి కోసం పాటుపడే వారిలో నేను మొదటి వాడినన్నారు. ఈనెల 29 లేదా 30 తేదీలలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ప్రకటించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.



లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెలికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో పీఓఎస్‌హెచ్ చట్టం-2013పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కో-ఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పీఓఎస్‌హెచ్ చట్టం, పని ప్రదేశా లలో దాని ప్రాముఖ్యత గురించి అధ్యాపకులకు విద్యార్థులకు చాలా క్లుప్తంగా వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా మాట్లాడుతూ పని ప్రదేశాలలో వేధింపులకు గురైనప్పుడు సంబంధిత కమిటీకి ఫిర్యాదు రూపంలో తెలియజేయాలని అట్టి సమస్యను 90 రోజులలో పరిష్కరించాలని విద్యార్థులు ఇలాంటి వివిధ చర్యలపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళా సాధికారత సమన్వయకర్త బి.ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థినులు ఈ సమాచారాన్ని వీలైనంత వరకు తమ కుటుంబ సభ్యులు, పని ప్రదేశాలలోనూ పరిసరాలలోను ప్రచారం చేయాలని కోరారు. ఇటువంటి విజ్ఞాన సభను ఏర్పాటు చేసినందుకు సఖి సెంటర్ వారికి అధ్యాపకులు, విద్యార్థులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షేక్ ఖాజాబీ, అధ్యాపకులు రమ్య, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ పదవికి రాజీనామా..!

తాడూర్ : పీఏసీఎస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తాడూర్ మండల పీఏసీఎస్ చైర్మన్ సమద్ భాషపషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా సహకార సంఘం అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత కారణాలవల్ల చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.



ముగిసిన వట్టెం వెంకన్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వట్టెంలో ఈ నెల 22వ తేదీన ప్రారంభమైన వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 38వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. స్థానాచార్యులు సముద్రాల శ్రీమన్నారాయణ చార్యులు, ప్రధాన అర్చకులు వెంకట ప్రసాద చార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం శాస్త్రోక్తంగా హోమం, అభిషేకం నిర్వహించి స్వామి వారి పుష్కరిణిలో చక్ర స్నాన ఘట్టాన్ని పూర్తి చేశారు. అనంతరం శ్రీ పుష్ప యాగ ద్వాదశారాదన, సప్తావరణం గావించి ధ్వజావరోహనతో ఆరు రోజులుగా సాగిన బ్రోహ్మోత్సవాలను ముగించారు. ముగింపు కార్యక్రమంలో బ్రహ్మోత్సవ కైంకర్యపరులు అనంత క్రాంతి కుమార్ రెడ్డి దంపతులు, సందడి ప్రతాప్ రెడ్డి సోదరులు, పెరుమాళ్ళ సచ్చితానంద రెడ్డి, పాండు రంగా రెడ్డి, నరేందర్ రెడ్డి, చంద్రా రెడ్డి, బండారు రాజశేఖర్, జక్కాల్ రెడ్డి, భాస్కరాచారీ, నరసింహా స్వామి, తివారీ, విజయ్ మిశ్రా, శ్రీనివాస్, రామ కృష్ణ, రామ తేజ, తదితరులు పాల్గొన్నారు.





పాలెం వెంకన్న హుండీ లెక్కింపు

మండల పరిధిలోని పాలెంలో శ్రీ లక్ష్మీ అలర్మేల్ మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలు, శివాలయం హుండీ లెక్కింపు నుండి వచ్చిన ఆదాయం బ్రహ్మోత్సవాలు, శివరాత్రి సందర్భంగా 3 నెలలకు గాను వచ్చిన ఆదాయం రూ.3.88.673 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా దేవాలయ శాఖ పరిశీలకులు వెంకటేశ్వరి, ఆలయ అర్చకులు మాజీ ధర్మకర్తలు సొప్పరి బాలస్వామి, బోనాసి పెద్ద కుర్మయ్య, బండారు జగదీష్ కుమార్, జగన్మోహన్, శ్రీను, వెంకటేష్, శివకుమార్, ఆలయ సిబ్బంది బాబయ్య, గోపాల్, వెంకట్ స్వామి, జ్యోతి, శ్రీదేవి, బంగారమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
గురువారం | మార్చి 28, 2024 | www.navatelangana.com

ఎకాట, కోడిపందాలు ఆడే వారిపై ..
చట్టప్రకారం చర్యలు తప్పవు : ఎస్పీ



జోగులాంబ గద్వాల : జిల్లా లో పేకాట, కొడి పందాలు ఆడే వారి పై, పబ్లిక్ లో ఓపెన్ డ్రింకింగ్ (మద్యం) త్రాగే వారి పై, పబ్లిక్ లో న్యూసెన్స్ చేసే వారి పై కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ రితిరాజ్ హెచ్చరించారు. Sec 9(ii) టీఎస్ గేమింగ్ యాక్ట్- 1974 ప్రకారం.. కొడి పందాలు ఆడటం, Sec 9(i) , sec 3,4 సెక్షన్ ల టీఎస్ గేమింగ్ యాక్ట్-1974 ప్రకారం పేకాట ఆడటం చట్టరీత్య నేరమని అన్నారు. జిల్లా లో ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తిసుకొని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. పబ్లిక్ లో ఓపెన్ మద్యం తాగేవారు, న్యూసెన్స్ చేసే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పనులను త్వరగా పూర్తి చేయండి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : పనులను త్వరగా పూర్తి చేయాలని కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న మరమ్మతుల పనులను జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. వేగంగా పనులను పూర్తి చేసి పాఠశాలను విద్యా ర్థులకు అందుబాటులో తీసుకో రావాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయున్ని పాఠశాల గురించి అడిగి తెలుసుకున్నారు. పెయింటింగ్ వెంబడే వేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఉపఎన్నికకు బందోబస్తు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : గురువారం జరిగే మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికకు జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీ డీవో కార్యాలయానికి బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్, పోలీసు అధికారులు చేరుకొని బందోబస్తు ఏర్పాట్లను పరిశీ లిం చారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాటా డుతూ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. 80 మంది లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలచే పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం చుట్టూ బారికెడ్స్ ఏర్పాటు, క్యూ లైన్స్ ఏర్పాటు, ట్రాఫిక్ డైవర్షన్ తదితర ఏర్పాట్లను చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, ఎస్పి సిఐ రామ్ లాల్, నారాయణపేట సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్, ఎంపీడీవో పాల్గొన్నారు.

వరకట్న వేధింపు కేసులో..
వ్యక్తికి పదేళ్ల జైలు, రూ.20 వేల జరిమానా

నారాయణపేటటౌన్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ హరిజన్ నరసింహ తండ్రి దొడ్డ చిన్న కిష్టప్ప, గ్రామం భూత్పూర్, మక్తల్ మండలం పై నేర నిరూపణ అయినందున నేరస్తుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటుగా రూ. 20వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. తేదీ 26-10-2020 న నేరస్థుడు తన భార్య నరసమ్మ (20) రాత్రి భోజనం చేసుకొని పదిన్నర గంటలకు పడుకున్నారని, తేదీ 26-10-2020 న తెల్లవారుజామున అందాజ 3:50 గంటలకు నిద్రలేచి చూడగ తన భార్య కనిపించలేదని ఫిర్యాదుపై అప్పటి ఎస్ఐ శ్రీరాములు మక్తల్ ప్రస్తుతం ఎస్ హెచ్ ఓ టపాచ బుత్రి హైదరాబాదు ఎఫ్ ఐఆర్ నమోదు చేయగా తర్వాత ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా మృతురాలి తల్లి మీసాల భీములమ్మను విచారించగా మృతురాలు నరసమ్మ హరిజన నరసింహులు ప్రేమించి సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. రెండు నెలలు మంచిగ సంసారం చేసుకున్నారు. తర్వాత నేరస్తుడైన హరిజన్ నరసింహ అతని తల్లి తండ్రి నీవు ఎలాంటి కట్నం లేకుండా ప్రేమ పెళ్లి చేసుకున్నావని, రూ.2 లక్షల కట్నం 5 తులాల బంగారం తీసుకురావాలని వేధింపులకు గురి చేయగా గ్రామస్తుల సమక్షంలో వారికి సర్ది చెప్పి దసరా పండగకు ఇస్తామని తెలిపిన, వారి వరకట్న వేధింపులు భరించలేక భూత్పూర్ రిజర్వాయర్లో దూకి ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు. దీంతో ఇట్టి కేసు మధుసూదన్‌రావు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ నారాయణపేట ప్రస్తుతం అడిషనల్ డీసీపీ సైబరాబాద్ హైదరా బాద్ కేసును పరిశోధించి నేరస్తులకు వ్యతిరేకంగా 16 మంది సాక్షులను విచారించి నేరస్తులపై చార్జిషీటు కోర్టులో వేయగా ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 11 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఆదేశానుసారం భాగ్యలక్ష్మి రెడ్డి ఎస్ఐ మక్తల్, పోలీస్ కానిస్టేబుల్స్ కబీర్, కే. బీమ్ రాజ్ లు సాక్షులకు సమన్సు తామీలు చేయగా బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, విజయ్, సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరిచగా నేరస్తుని నేర నిరూపణ కావడంతో నేరస్తుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ జడ్జీ తీర్పు ఇచ్చారు. నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి త్వరలో రివార్డు అందజేయనున్నట్లు తెలిపారు.

రౌడీ షీటర్ల మేళా ..



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా పరిధిలో ఉండే 56 మంది రౌడీషీటర్లకు బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ రౌడీషీటర్స్ మేళా నిర్వహించారు. ప్రస్తుతం ఏం పని చేస్తున్నారు.. ఎలా జీవిస్తున్నారు.. వారి నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులను, నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎప్పుడు ఉంటుందని ఎస్పీ సూచించారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని, చట్టం నుంచి ఎవరు తప్పించు కోలేరని ఎస్పీ అన్నారు. జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్లకు ఎస్పీ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫోరెన్సిక్ మాడ్యూల్స్ , శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో పురోగతితో, నేరస్థులు చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం అని అన్నారు. వారు ఏ నేరం చేసినా పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శ కత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని, మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులు కోని వారి మీద అదేవిధంగా మళ్లీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరి ంచారు. నేరం చేసే ముందు, మీరు (రౌడీ షీటర్లు) మీ కుటుంబాలు, వారి భవిష్యత్ గురించి ఆలోచించాలి.రౌడీ షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అదేవిధంగా రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలోని షీటర్‌లు ఎలాంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు ఎన్. లింగయ్య, మహేష్, సీఐ లు రామ్ లాల్, శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఊట్కూర్ : మండల కేంద్రంలోని ఒకటో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నా రులు, ఐసీడీఎస్ పీడీగా చిన్నారి హనీష్, సీడీపీఓ గా వైష్వి, సూపర్ వైజర్‌గా అక్షర, అంగన్వాడీ టీచర్‌గా అక్షయ వ్యవహరించారు. చిన్నారులు వివిధ అధికారులగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటేశ్వరమ్మ , ఆయా అంజలమ్మ , చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లవేళలా వైద్యసేవలు అందించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : ప్రజలకు ఎల్లవేళలా వైద్యం అందించేందుకు అధి కారులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ పై బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ సిబ్బంది ఏ పని నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్‌లో ఏమి చేశారు.. ఎన్ని ఇండ్లు విజిట్ చేశారు.. తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందులు ఎలా ఇస్తున్నారు.. ఎలా పంపిణీ చేస్తున్నారని అడిగారు. ఫీల్డ్ లో సబ్ సెంటర్లు పీహెచ్సీల వారీగా మందుల పంపిణీపై ఆరా తీశారు. లెప్రసి కేసులు ఎన్ని వచ్చాయి మార్చిలో ఏ పని చేశారు, అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో స్ట్రెస్ మేనేజ్మెంట్ ఎన్ని క్యాంపులు పెట్టారు. ఈ నెలలో ఇంకా ఎన్ని క్యాంపులు పెట్ట లేదని అడిగారు. కమ్యూనిటీ మొబైల్ జేషన్ అంటే ఎలా చేస్తారు. తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మక్తల్ లో ప్రైవేటు హాస్పిటల్ లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగారు. కొత్తగా రెండు దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్‌కు వివరించారు. దరఖాస్తుల వారీగా ఇన్‌స్పెక్షన్ చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎవరి పనులు వాళ్లే చేసుకోవాలని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు లేకపోతే జీతం కట్ చేయాల్సి వస్తుందని డీఎంహెచ్‌ఓకు హెచ్చరించారు. విధులకు మూడు రోజులు ఆలస్యమైనచో జీతం కట్ చేస్తారని తెలిపారు. టూర్ డైరీ ముందే సబ్మిట్ చేయాలని బయోమెట్రిక్ ప్రతిరోజు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ కే.సౌభాగ్య లక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య ఉండదు ..

నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్య ఉండబోదని, జిల్లా ప్రజల అవసరాలకు సరిపడా తాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా పేట జిల్లాలోని 172 గ్రామాలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు (రిజర్వాయర్) నుంచి చందాపూర్ కుసుమద్ పల్లి నీటి శుద్ధి కేంద్రం ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని, కోయిల్ సాగర్ లో ప్రస్తుతం 0.83 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయని ఈ వేసవి కాలంలో కోయిల్‌సాగర్ నుంచి సరఫరా అయ్యే తాగు నీటికి ఎలాంటి కొరత ఉండదని కలెక్టర్ చెప్పారు. జూరాల వెనుక జలాల నుంచి జిల్లాలోని 59 గ్రామాలకు పారేవుల, నంది మల్ల పథకాల ద్వారా తాగునీటి జరుగుతోందని, ఈ వేసవికి జూరాలలో నీళ్ళు తగ్గినా సంగం బండ రిజర్వాయర్ లో అందుబాటులో ఉన్న 0.7 టీఎంసీల నీళ్ల ల్లో 0.5 టీఎంసీలు తాగునీటికి వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా పథకాల నుంచి కూడా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం ఉండదని తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం ద్వారా 180 గ్రామాలకు తాగునీటి సరఫరా నిత్యం జరుగుతోందని చెప్పారు. శ్రీశైలం నది జలాల నుంచి జూలై 15 వరకు నిరంతరం నీటి సరఫరా ఉంటుందని వెల్లడించారు.జిల్లాలోని మొత్తం 280 గ్రామ పంచాయతీలలో 1312 బోర్ వెల్స్ ఉన్నా యని, వాటిలో 308 బోర్ల కు మరమ్మతులు చేయాల్సి ఉందని, 282 బోర్ల



మరమ్మతులు పూర్తయ్యాయి. వీటితో పాటు ఆయా గ్రామాల పరిధిలో 462 చేతి పంపులు ఉండగా వాటిలో 142 చేతిపంపుల మరమ్మతులు చేయా ల్సి ఉందని, 145 చేతి పంపుల మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 4095 మీటర్ల మేర పైప్ లైన్ల లీకేజీల కు గాను 3525 మీటర్ల పైప్ లైన్ల మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలోనూ పట్టణ వాసులకు ఈ వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నారాయ ణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల జనాభా అవసరాలకు ప్రతినిత్యం 7.30 ఎం.ఎల్.డీ ల తాగునీరు అవసరం ఉండగా మిషన్ భగీరథ ద్వారా మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం నుంచి రోజు 7.30 తాగునీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. ఒకవేళ భగీరథ తాగునీటి సరఫరాలో ఏదైనా ఆటంకం కలిగితే పట్టణంలోని 104 పవర్ బోర్ ల ద్వారా ప్రత్యామ్నాయంగా అన్ని వార్డులకు తాగునీటి సరఫరా చేస్తారని తెలిపారు. మక్తల్ మున్సిపా లిటీలో 16 వార్డుల జనాభా అవసరాలకు నిత్యం 2.80 ఎం ఎల్‌డీ ల తాగునీరు అవసరం ఉండగా మన్యం కొండ నీటి శుద్ధి కేంద్రం ద్వారా రోజూ 2.80 తాగునీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 140 పవర్ బోర్లతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల జనాభా అవసరాలకు 3740 కేఎల్ ల తాగునీరు అవసరముండగా మిషన్ భగీ రథ ద్వారా 1390 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, స్థానికంగా ఉన్న పవర్ బోర్ల ద్వారా 6069 కే ఎల్ ల నీటి సరఫరా జరుగుతోందని, ఈ మున్సిపాలిటీ లోనూ పట్టణవాసులకు ఈ వేసవిలో తాగునీటి తిప్పలు ఉండవని కలెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- అదనపు కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు



జోగులాంబ గద్వాల : గురువారం జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ముసిని వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. బుధవారం గద్వాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం(ఎం.పీ.డీ. ఓ)లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసన మండలి (ఎం.ఎల్.సీ) ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, పోలింగ్ కేంద్రం వద్ద అన్ని మౌలిక సదుపా యాలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేసే విధంగా చూడాలన్నారు. జిల్లాలో 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గం ఇద్దరు శాసనసభ్యులు, ఎం.ఎల్.సీ 1 , జెడ్పీటీసీ 12, మున్సిపాలిటీల వారీగా గద్వాల్ 37, అయిజ 20, వడ్డేపల్లి 10, అలంపూర్ 10 మంది కౌన్సిలర్లు, ఎం.పీటీసీలు మండలాల వారీగా గద్వా ల్ 13, ధరూర్ 12, కేటీదొడ్డి 11, గట్టు 15, మల్దకల్ 13, అలంపూర్ 05 , ఉండవెల్లి 10, అయిజ 15, వడ్డేపల్లి 05 ,ఇటిక్యాల 15, మానవపాడు 09 , రాజోలి 10 మొత్తం 225 మంది ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీ ల పరిధి మార్క్ చేసి బార్కేడ్‌లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయా లని సూచించారు. క్యూ పద్ధతి పాటించి, ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ కాంతమ్మ, ఎన్నికల విభాగపు సూపరిం టెండెంట్ నరేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు 64 కేంద్రాలు..

యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని సేకరించేందుకు జిల్లాలో 64 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాల యంలోని తన ఛాంబర్లో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 4వ తేదీన జిల్లాలో మొదటి విడతగా 32 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గద్వాల మండలంలో - 18, గట్టులో- 5, కేటీ దొడ్డి- 9, మొత్తం 32 కొనుగోలు కేంద్రాలను ప్రారంభి ంచనున్నట్లు తెలిపారు. మిగిలిన 32 కేంద్రాలను ఏప్రిల్ 10న రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో - 43, పిఏసియస్ ఆధ్వర్యంలో- 21 కేంద్రా ల ద్వారా రైతులు పండించిన వరి ధాన్యాన్ని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా సేకరించడం జరుగుతుందన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు నిర్వాహ కులకు కలెక్టర్ కార్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వరి ఏ- గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ .2203/- సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2183/-ల మద్ద తు ధర చెల్లిం చడం జరుగుతుందన్నారు. మద్దతు ధర లభించాలంటే రైతులు తప్పనిసరిగా ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం 17 కు తక్కువ ఉండేటట్లు చూసుకో వాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తప్పకుండా తమ వెంట బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తేవాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం తరలిరాకుండా నందిన్నే, ఇర్కిచెడ్, బల్గెర, ర్యాలంపాడు, సుంకేసుల, పుల్లూరు, బైరాపురంల వద్ద ఏడు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఉపాధి కూలీలకు పని కల్పించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేటటౌన్ : వేసవిలో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకో వాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశపు హాల్లో ఉట్కూరు మండల ఉపాధి హామీ పనులపై డీఆర్డీఓ, ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ఉపాధి హామీ పనులు కల్పించి ఉపాధి కూలీ లను ఆదుకో వాలన్నారు. తాగునీరు తదితర సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీ.ఆర్.డీ.ఓ, ఎం.పీ.డీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రం ద్వారక ఫంక్షన్ హాల్లో డాక్టర్ ప్రాణేష్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ మాజీ మార్కెట్ చైర్మన్ రవి యాదవ్, బోయ నరసింహ పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి గ్రామంలో మక్తల్ నందినినగర్‌కు చెందిన తిరుపతి చంటప్ప కుమార్తె వివాహానికి మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ సినిమాని నిషేదించాలి : సీపీఐ



జోగులాంబ గద్వాల : నిజాం నియంతృత్వా నికి వెట్టిచాకారి విముక్తి కై కమ్యూనిస్టులు (సీపీఐ) నడిపిన మహోత్తర వీర తెలంగాణ సయుధ పోరా టాన్ని నేడు వక్రీకరించి మతాలను రెచ్చగొట్టే విధంగా ఉందని ఈ సినిమాను వెంటనే నిషేదించాలని, తీసిన, తీయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జోగులాంబ గద్వాల జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుధువారం గద్వాలలోని అ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బీ.ఆంజనేయులు మాట్లాడారు. బీజేపీ రెచ్చగొట్టే ఉద్దేశం తోనే ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. రజాకార్ సినిమాని నిషేదించాలని,హిందూవులు, ముస్లింలు రెచ్చిపోకుండా ఇది ఎన్నికల రాజకీయ కుట్రగా భావించి మతోన్మాద పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పేరు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, సీపీఐ మండల ఇన్‌చార్జి సుంకులమ్మ మెట్టు మహేష్, నాయకులు ప్రకాష్, ఏఐటీయూసీ నాయకులు నాగరాజు, పచ్చర్ల మురళి, ఏఐఎస్ఎఫ్ నరేష్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవినాయుడు

గట్టు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి మన్నే జీవన్‌రెడ్డిని గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి మరింత బలాన్నివ్వాలని జాతీయ కాంగ్రెస్ కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అసెంబ్లీ ఎన్నికల హామీ మేరకు.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేశారని పేర్కొన్నారు. గద్వాల జిల్లాలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు మార్చి 28న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గృహ ప్రవేశంలో..
విరక్తమఠం సిద్దిలింగమహాస్వాములు

మక్తల్ : మక్తల్ మండలం జక్లేర్ గ్రామ వాస్తవ్యులైన లక్ష్మీనరసింహ ఇంటి పూజ కార్యక్ర మంలో పశ్చిమాది సంస్థాన విరక్తమఠం సిద్దిలింగ మహాస్వాములు ఆదిత్య పరశ్రీ స్వామి బీజ్వార్ స్వామి, తదితర స్వాములు పాల్గొని నూతన గృహం లోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అలాగే సిద్దిలింగా స్వామి మాట్లా డుతూ త్వరలో నెరడగం మఠం ఆధ్వర్యంలో నిర్వహి ంచే జాతర మహోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వాముల ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.



జాబ్‌కార్డున్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి : ఏఐపీకేఎంఎస్



ధన్వాడ : జాబ్‌కార్డున్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రశాంత్, సహాయ కార్యదర్శి హాజీ మాలంగ్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయం భగత్ సింగ్ భవనంలో ఏర్పాటు చేసిన ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం జిల్లాలో అమలవుతున్న పరిస్థితిని కూలీల సమస్యలు పరిష్కరి ంచాలని కోరారు. మండుటెండల్లో గ్రామాల్లో పని చేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు కనీస వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే ప్రదేశాల్లో కూలీలకు నిలువ నీడ లేదని, తాగునీరు లేదని, దాహార్తి తీర్చుకునేందుకు ఎ లాంటి సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. టెంట్లు ,పనిముట్లు తదితర సదుపాయాలు కల్పించాల్సి ఉండంగా ఏఒక్క గ్రామంలో ఆ ఏర్పాట్లు చేయలేదన్నారు. గత పదేళ్ల క్రితమే ఉపాధి హామీ కూలీలకు పనిముట్లైన గడ్డపారలు, పారలు టెంట్లు సరఫరా చేశారని, నేటికీ అవి ఎక్కడ కూడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు కొలతల ప్రకారంగా లెక్క కట్టడం వల్ల రోజు కూలి రూ.80లు, రూ. 90లు, రూ.100 వంద రూపాయలు మాత్రమే వస్తున్నట్లు వాపోయారు. రోజు కూలి రూ. 600లు చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవిలో 50 శాతం అదనంగా కలిపి వేతనం ఇవ్వాలన్నారు. ఏడాది పొడుగునా 200 రోజులు పని రోజులు కూలీలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పిరెడ్డిపల్లిలో జిల్లాలో పలు మండలాలలోని తదితర గ్రామాల్లో కూడా గత నాలుగు నెలలుగా పని చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , పని విధానం వల్ల కూలీల సంఖ్య పెరిగేది పనులు వేగవంతంగా జరిగేవి వారిని తొలగించడం వారి పని విధానాన్ని మార్చడం ఉపాధి హామీకి నిధులు తగ్గించడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగా నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. పని భద్రత ప్రమాద బీమా తదితర ఇన్సూరెన్స్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు వర్తింపజేయాలని ప్రతి కూలీపై ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు పని భద్రత ఆరోగ్యం, ఎండ తాపం తట్టుకోవడానికి తాగునీరు, ఓఆర్ఎస్ , వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలంగ్, నాయకులు కనక రాయుడు , సాయిలు , నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మద్యం విక్రయాలు..

- పోలీసుల దాడుల్లో .. పట్టుబడుతున్న మద్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఊట్కూర్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టడంతో మద్యం పట్టివేత వెలుగు చూస్తున్నాయి. మండలంలో పట్టుబడుతున్న మద్యంను చూస్తే మండలంలోని ఆయా గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం ఏ మేరకు కొనసాగుతుందో ఇట్టే అర్థమవుతుంది. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తండాలో అక్రమంగా నిర్వహించిన కర్ణాటక మద్యం దాదాపు తొమ్మిది లీటర్ల ను ఎక్సైజ్ శాఖ వారు పట్టుకొని కేసు నమోదు చేశారు. సమస్తాపూర్‌లో ఓ డబ్బాలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి 71 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. చిన్నపో ర్ల గ్రామానికి చెందిన రంగం రవి కిరాణం షాపులో 39.36 లీటర్ల మద్యం లిక్కర్ ట్రాన్స్ ఫోర్స్ పోలీస్‌లు దాడి చేసి పట్టుకున్నారు. దీన్ని బట్టి చూస్తే మండలంలోని ఆయా గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మకాలు ఏ మేరకు కొనసాగుతున్నాయో అర్థమవుతోంది. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేయడంతో అక్రమ మద్యం అమ్మ కాలకు బ్రేక్ పడడం ఖాయం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.